షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 25 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 25 October 2024 PAGES : 8 PRICE : 5/-



## అమరావతికి రైల్వే లైన్

- కేంద్ర కేబినెట్ ఆమోదం
- అమరావతికి హైదరాబాద్, చెన్నై, కోల్ కతాతో కనెక్టివిటీ
- 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మాణం
- కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన వంతెన నిర్మాణం
- రూ.2,245 కోట్ల వ్యయంతో అనుసంధాన ప్రాజెక్టు

# రైతులకు శుభవార్త



- నేరుగా ఖాతాల్లోకే బోనస్ డబ్బులు..!
- వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక
- నివేదికలో ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు
- మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, ఐసీడీఎస్ పథకాల కింద పంపిణీ చేయడానికి సంబంధించిన సన్న బియ్యంపై చర్చ

హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు పలు హామీలు ఇచ్చింది. ఇందులో రూ.2 లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఉన్నాయి. ఇందులో రుణ మాఫీ అందరికీ చేయలేదు. ఇక రైతు భరోసా ఇప్పటికీ ఇవ్వలేదు. తాజాగా వడ్ల కొనుగోలు, వడ్లకు సంబంధించి రూ.500 బోనస్ పై మంత్రి వర్గ ఉపసంఘం సీఎం రేవంత్ రెడ్డి నివేదిక ఇవ్వనుంది. నివేదిక సిద్ధమైనట్లు భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 26వ తేదీన జరగబోయే మంత్రివర్గ సమావేశంలో ఈ నివేదికపై చర్చించనున్నట్లు తెలిసింది. ధాన్యం కొనుగోళ్లపై బ్యాంకు గ్యారంటీతో పాటు మిల్లింగ్ చార్జీలు పెంచడం వంటి అంశాలు నివేదికలో ఉన్నట్లు ఉత్తమ్ చెప్పారు. మధ్యాహ్న - మిగతా3లో

## రుణస్థాయిలను పెంచేందుకు...



- వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ అజయ్ బంగాతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ భేటీ..
- భవిష్యత్తులో సిఫార్సుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి
- పపంచ పబ్లిక్ గూడ్స్ ప్రైవేట్ క్యాపిటల్ భాగస్వామ్యం, ఇంధన భద్రత, బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలకు సంబంధించిన అంశాలపై చర్చ
- 2030 నాటికి ప్రపంచ ప్రజా వస్తువుల కోసం స్థిరమైన రుణస్థాయిలను మూడురెట్లు పెంచేందుకు దోహదం చేయాలి

2

## ఘట్ కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ పొడిగిస్తున్నాం



3

- 90 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ పూర్తయిందన్న కేంద్రమంత్రి
- వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు చేస్తున్నామన్న కేంద్రమంత్రి



## రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం

- ప్రియాంక గాంధీ ఆస్తుల వివరాలు
- వయనాడ్ లోక్ సభకు నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ
- రూ.12 కోట్ల విలువైన ఆస్తులను ప్రకటించిన కాంగ్రెస్ నాయకురాలు
- రూ.4.24 కోట్ల చరాస్తులు, రూ.7.74 కోట్ల స్థిరాస్తుల వెల్లడి

2


## ఈసారి చెట్లపై 'హైడ్రా' ఫోకస్

- ఇక హైదరాబాద్ వాసుల ట్రాఫిక్ సమస్యకు చెక్?
- హైదరాబాద్ మహానగర సమస్యలపై హైడ్రా ఫోకస్
- ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతున్న చెట్ల కొమ్మలను తొలగింపు
- హైడ్రా అధికారులు ఇతర విభాగాలను సమన్వయం చేసుకుని అడుగులు




హైదరాబాద్

హైదరాబాద్ నగర సమస్యలపై ఫోకస్ చేసిన హైడ్రా లిస్టును రెడీ చేసుకుంది. మొదటగా ట్రాఫిక్, డ్రైనేజీ వ్యవస్థపై ఫోకస్ చేసింది. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతోంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు ఇతర విభాగాలను సమన్వయం చేసుకుని అడుగులు వేస్తుంది. ట్రాఫిక్ జామ్‌కు గల కారణాలను తెలుసుకుని జీహెచ్ఎంసీతో కలిసి పని చేస్తోంది. ఇక తాజాగా హైదరాబాద్‌లోని చెట్లు పరిరక్షణతోపాటు ప్రధాన రహదారులు, కాలనీల్లో ప్రమాదకరంగా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని హైడ్రా కమిషనర్ రంగానాథ్ నిర్ణయించారు. ఇందుకు జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు హైడ్రా కార్యాలయంలో సంబంధిత అధికారులతో - మిగతా3లో




## తీవ్ర తుఫానుగా మారిన దానా..

- ఈ రాష్ట్రాలపైనే ఎక్కువ ప్రభావం ఉంటుందన్న ఐఎండీ..
- శుక్రవారం వేకువ జామున తుఫాను తీరం దాటే అవకాశం
- గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు
- ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్ర ప్రభావం
- తీరం దాటక భారీ నుంచి అతిభారీ వర్షాలు

## మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్

- మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బండి సంజయ్ హాట్ కామెంట్స్
- పేదల ఇండ్ల కూల్చివేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం
- మూసీ ప్రాజెక్టు పేరిట కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతోంది
- వడ్డీల రూపంలో రూ. 10 నెలల్లోనే రూ. 60 వేల కోట్లు కట్టారు
- హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ చేతులెత్తేసింది

హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మూసీ ప్రాజెక్టు ఓ పెద్ద స్కామ్ అని ఆరోపించారు. మూసీని కాంగ్రెస్ నేతలు ఏటీఎంలా మార్చుకున్నారని విమర్శించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. కాంగ్రెస్ సర్కార్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో దోపిడీ జరిగితే.. ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో మూసీ పేరుతో దోచుకోవాలని చూస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. ఉద్యోగులకు సరిగ్గా జీతాలు ఇవ్వలేకపోతున్నారు కానీ.. మూసీ కోసం రూ. 1.50 లక్షల కోట్లు ఎక్కడి నుంచి తీసుకువస్తారని నిలదీశారు. మూసీ కోసం అంత అప్పు చేయడం ఎందుకు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర - మిగతా3లో



## దీపావళిలోపే టపాసులు పేలుతుంది

- గత ప్రభుత్వంలో ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారు
- రెండు రోజుల్లో ఏం జరుగుతుందో మీరే చూస్తారు..
- బావ, బావ మరుదులిద్దరు పబ్లిసిటీతో పబ్బం గడుపుతున్నారు
- ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, ధరణి వంటి సుమారు 8 నుంచి 10 ప్రధాన అంశాల్లో చర్యలు ఉంటాయి
- అన్ని సాక్ష్యాధారాలతో ఫైళ్లు కూడా సిద్ధం చేశాం : మంత్రి పొంగులేటి



# గాయపడిన గీత కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

మోకు దెబ్బ నాయకులు రమేష్ గౌడ్ డిమాండ్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 24:** నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలం చంద్రయ్య పల్లి గ్రామానికి చెందిన గడ్డ మీది చేరాలు అనే గీత కార్మికుడు గురువారం మల్లంపల్లి గ్రామ తాటి వనం లో వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడ్డాడు. ఇది గమనించిన సమీపంలోని గీత కార్మికులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం 108 అంబులెన్సు లో వరంగల్ లోని ఎంజిఎం కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చేరాలు గౌడ్ ను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పరామర్శించారు.

ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన చేరాలు గౌడ్ కు సంబందించిన వివరాలు బీసీ కార్పొరేషన్ ఆబ్కారి శాఖ కు పంపించడం జరుగుతుందని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ప్రకటించిన విదంగా తాటి చెట్ల పై నుంచి పడి గాయపడిన శాశ్వతంగా వికలాంగులైన చనిపోయిన గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రే షియా 7 కోట్ల 90 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలన్నారు. గీత కార్పొరేషన్ కు చైర్మన్ తో పాలక మండలిని నియమించాలని అన్నారు. గాయపడిన చేరాలు గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లం పల్లి గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు గుండె బోయిన రమేష్ గౌడ్ గడ్డమీది ఐలయ్య గౌడ్ గడ్డమీది అశ్విన్ గౌడ్ అన్వేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 24:** అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానా ల్లో చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు తన కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని 20 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి విడుదలైన 7,70,000 వేల విలువ గల 20 చెక్కులను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆపద సమయాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని కార్పొరేట్ ఆసుపత్రిలో సైతం చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

# దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు అక్టోబరు 24:** అడ్డగూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నల్లగొండలో జరిగిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే గాదరి అనుచిత వాక్యాలు చేశారు. దీనిపై నిరసన తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కిషోర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం అడ్డ గూడూరు పోలీస్ స్టేషన్ లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా రాజీనామా చేసిన ఉద్యమ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అలాంటి నాయకుని పై అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి వెంకట్ రెడ్డికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల పవన్ బాలెంల మహేందర్ బండ నరేందర్ పనికెర సూర్య కుమార్ బాలెంల జీవన్ పోలేపాక ఉపేందర్ ఉడుగు మల్లేష్, పెరుమండ్ల నిఖిల్ గూడపు ప్రవీణ్, బోడ సన్ని తదితరులు పాల్గొన్నారు



## ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన మల్లాపూర్ పోలీసులు





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 24:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మల్లాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా గురువారం రోజున మండల కేంద్రంలోని ఇంటర్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విధి నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయి అమరులైన పోలీసుల త్యాగాల గురించి అవగాహన కల్పించడంతో పాటు పలు అంశాలపై ఎస్సై కిరణ్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే కేసుల వివరాలను తెలిపే డైరీలు, అరెస్ట్ అయిన వారిని ఉంచే లాకప్ రూం లు, వైర్లెస్ సెట్, రైటర్ రూమ్, తుపాకీలు వాడే విధానం, డయల్ 100, సైబర్ క్రైమ్, పోలీస్ స్టేషన్ యొక్క భౌగోళిక మ్యాప్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. దీంతో పాటుగా ఒక మంచి పౌరుడుగా సమాజంలో గుర్తింపు పొందాలంటే ఏ విధంగా రాణించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మెజీషియన్ కటకం నితిన్ కుమార్ కు పద్మశాలి సంఘం ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన కటకం కుమార్ - కవిత ల కుమారుడు కటకం నితిన్ కుమార్ మెజీషియన్ గా జాతీయ స్థాయిలో నేషనల్ ఛాంపియన్ అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం తో పాటు ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం గురువారం ఆయనను మెమోంటో శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కటకం వెంకటేశం బేతి రాములు జిల్లా ప్రధాన కార్యదర్శి బింగి నరసింహులు జిల్లా కార్యదర్శి చెన్న నర్సింగరావు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఆడెపు బాలస్వామి జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ ఆలేరు పట్టణ అధ్యక్షులు పాశీకంటి శ్రీనివాస్ కందగట్ల నరేందర్ చిట్టిమిళ్ల వెంకటేష్ చింతకింది రాములు భోగ సంతోష్ బడుగు జహంగీర్ గట్టు రాజు కటకం సత్యనారాయణ కటకం మల్లేశం ఆడెపు పురుషోత్తం పాశికంటి ఉపేందర్ ఆడెపు భాస్కర్ మచెన కృష్ణ మంగళపల్లి వెంకటేశం అమృతం నరసింహులు కర్నాల నర్సింగరావు ఎలగందుల యాదగిరి చింతకింది సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత బాల్య స్నేహితుడి

# కుటుంబానికి మిత్రుల బాసట



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి అక్టోబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 ఎస్సెస్సీ బ్యాచ్ కు చెందిన తాటికాయల సురేందర్ ఇటీవల చనిపోవడంతో ఆ బ్యాచ్ మిత్రులందరూ కలిసి 51,500/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి గురువారం అందించారు. చిన్ననాటి స్నేహితుడిని కోల్పోవడం బాధాకరం వ్యక్తం చేస్తూ తాటికల సురేందర్ కు ప్రగాఢ సంతాపాన్ని తెలిపి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. తమ బ్యాచ్ కుటుంబ సభ్యులకు ఆపద ఉందని తెలిస్తే ఆర్థికంగా తోచిన సహాయం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూదగాని సాగర్ పగడాల శ్రీనివాస్ ఇక్కిరి శ్రీనివాస్ జూకంటి సిద్దులు దూడల ప్రవీణ్ కామిటికారి సిద్ధులు గ్యార కుమార్ ఎలగల భాస్కర్ ఎలగల శ్రీను యాదగిరి కోనపురం నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువకులకు న్యాక్ లో ఉపాధి శిక్షణ కై దరఖాస్తులు ఆహ్వానం

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 24:** నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) కార్మిక సంక్షేమ మండలి శాఖ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ మరియు ఉద్యోగము కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ ఉమ్మడి జిల్లాలు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ తీసుకొనే అభ్యర్థులు 18 సంబీలు నుండి 35 సంబీలు వయస్సు కలిగిన యువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్ తెలంగాణ రాష్ట్రం చే గుర్తింపు పొందిన నిర్మాణ కంపెనీలలో ఉద్యోగం వంద శాతం ఇవ్వబడుతుంది శిక్షణ కాలంలో అభ్యర్థికి మధ్యాహ్న భోజనం యూనిఫాం స్టడీ మెటీరియల్ స్టేషనరీ, శిక్షణ కోర్సుకు సంబంధించిన ప్రాక్టికల్ మెటీరియల్ ఇస్తామని తెలిపారు ప్లంబింగ్ అండ్ శానిటేషన్ లాండ్ సర్వేయర్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడును. విద్యార్హతలు ఎస్ ఎస్ సి పాస్ మరియు ఆ పైన ఉండాలన్నారు, దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:- 1),అభ్యర్థి స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ 2),ఆధార్ కార్డు జిరాక్స్ 3),కులం సర్టిఫికెట్ 4),పాస్ పోర్ట్ సైజు ఫోటోలు- 5, తల్లి లేదా తండ్రివి కావలసినవి 1),లేబర్ కార్డు 2), ఆధార్ కార్డు 3),ఈ - కార్డు 4),రేషన్ కార్డు మొదలగునవి తీసుకొని 28 అక్టోబరు 2024 లోపు ట్రైనింగ్ ఇన్చార్జి జి.లక్ష్మణ్ రావు సెల్ నెంబర్: 9989615161 లో సంప్రదించగలరు. ట్రైనింగ్ సెంటర్ గవర్నమెంట్ వెటర్నేటి హాస్పిటల్ క్యాంపస్, ద్వారకపేట్ రోడ్, నర్సంపేట నందు ఉంటుందన్నారు.

## కోరుట్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 24:** కోరుట్ల పట్టణం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఫార్ఛ్యూన్ మెడ్ కేర్ హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు, ఈ ఉచిత వైద్య శిబిరం లో సుమారు గా 120 మంది అడ్వకేట్ ల కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమం లో కోరుట్ల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడరు రాజేష్ ఖన్నా అడ్వకేట్ లు డాక్టర్ లు అబ్దుల్ రహమాన్ అర్షియా అయేషా క్యాంపు ఇంచార్జి గజవెల్లి గణేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ లోని పలు ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారుల తనిఖీలు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబరు 24:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాల్లో ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీల పర్వం కొనసాగుతుంది. వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయనే నెపంతో కుత్బుల్లాపూర్ లో ఆగస్టు నెల నుంచి సర్వే నెంబర్ 55 నుంచి 226 ( 171 సర్వే నెంబర్ లలో) రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి పడింది ఈ విషయమై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్టర్ అశోక్ తో కలిసి సూరారం లోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరిస్తున్నారు.

## ఆధార్ తరహాలో.. విద్యార్థులకు అపార్

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి అక్టోబరు 24:** నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు ప్రవేశపెడుతోంది. విద్యార్థులకు ఓ ప్రత్యేక గుర్తింపు కార్డును తెచ్చేందుకు తాజాగా నిర్ణయించింది. అందరికీ ఆధార్ తరహాలో ఓ కార్డు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించింది. దాని పేరే.. 'అపార్' (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమి అకౌంట్ రిజిస్ట్రీ). ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు విద్యాలయాల వారీగా వివరాలను వేర్వేరుగా నమోదు చేసే ప్రక్రియ ప్రస్తుతం అమలులో ఉంది. దీనికి బదులుగా 'వన్ నేషన్-వన్ స్టూడెంట్ లక్ష్యంతో అన్ని రకాల విద్యాసంస్థల్లో నూ కేజీ నుంచి పీజీ వరకు ప్రతి విద్యార్థికి గుర్తింపు కార్డును జారీ చేయడమే నూతన విధానం. 12 సంఖ్యలతో మంజూరు చేయనున్న 'అపార్' ఐడీలో విద్యార్థుల సమగ్ర వివరాలను పొందుపర్చాల్సి ఉంటుంది. ఆన్ లైన్‌లో పూర్తి వివరాల నమోదుకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ అన్ని జిల్లాల అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని 'యూ-డైస్ ప్లస్ (డిస్ట్రిక్ట్ ఇన్ఫరేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్)'లో నమోదు చేశారు. ఒక్కో విద్యార్థికి ఒక 'పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్'(పెన్)ను కేటాయించారు. యూడైస్ ప్లస్ ఆధారంగా అపార్ కార్డులు అందించేలా డీఈవోల ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు.

**ప్రత్యేకత ఇదీ..**

ఈ కార్డులో భాగంగా విద్యార్థులు సాధించిన విజయాలు మార్కుల వివరాలు మెమోలు ఉపకార వేతనాలు నైపుణ్యాలను సంక్షిప్తంగా నమోదు చేస్తారు. ఇది ఒక విద్యార్థి జీవిత కాల గుర్తింపు కార్డు గా పరిగణిస్తారు. ఆధార్ తో అనుసంధానిస్తారు.ఎప్పుడు అవసరమైనా విద్యార్థుల సమగ్ర వివరాల ఒకే గొడుగు కింద అధీకృతంగా లభిస్తాయి. దీనివల్ల కోర్సుల్లో ప్రవేశాలు పొందే సమయంలో పదే పదే ధ్రువ పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు.కార్డ్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే సరిపోతుంది.ప్రవేశ పరీక్షలకు సంబంధించి పూర్తి వివరాలకు బదులు 12 అంకెల సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుంది.కాకపోతే కార్డు జారీ చేసే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమ్మతిని తీసుకోవాలి.ప్రతి ఒక్కరూ దీన్ని తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలి. 'అపార్'కార్డు ప్రాముఖ్యతపై విద్యాలయాల్లో ఈ నెల 19న నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో విశదపరిచాం. పాఠశాలల యాజమాన్యాలకు ముఖ్య సూచనలు తెలియజేశాం.ప్రతి విద్యార్థి సమగ్ర సమాచారం ఒక్క క్లిక్‌కు అందుబాటులో ఉంటుంది.

## జీవితంలో విజయానికి విద్య కీలకం పేదరికం నేరాలను తగ్గించడానికి ఇది ఉత్తమ మార్గం

పోలీస్ విధి విధానాల పోలీస్ స్టేషన్ పనితిరు ఆయుధాలు బాంబు స్క్వాడ్ పరికరాల పై ఓపెన్ హౌస్.జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.





**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి అక్టోబరు 24:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి పోలీస్ అమరవీరుల ను స్మరించుకుంటూ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. మెదక్ టౌన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల కళాశాలల విద్యార్థులు దాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అర్మడ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి పోలీసు చట్టాల గురించి డాగ్ స్క్వాడ్ ఫింగర్ ప్రింట్ డివైస్ ట్రాఫిక్ ఎక్విప్మెంట్ ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాలు ఏకే 47 ఎస్ ఎల్ ఆర్ కార్బన్ 9 ఎంఎం పిస్టల్ బీడీ టీమ్ క్లూస్ టీమ్ డాగ్ స్క్వాడ్స్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

## మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డి నాగేశ్వరరావు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 24:** బార్ అండ్ బెంచ్ స్నేహ పూర్వక సంబంధాల్ని కొనసాగిస్తానని న్యాయవాదులకు పూర్తి సహకారం ఉంటుందని సీనియర్ సివిల్ కోర్టు జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమం లో పాల్గొన్ని ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి కోర్టుకు మొదటి అధికారిగా రావడం తనకు చాలా సంతోషంగా ఉందని కోర్టులో అన్ని రకాల సౌకర్యాల కల్పన కు సహకరిస్తానని అన్నారు. మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహిద్దామని అన్నారు. పెండింగ్ కేసుల్ని పరిష్కరించడం కోసం న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి ప్రధాన కార్యదర్శి తునికి వేణు గోపాల్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు అబ్దుల్ హఫీజ్ సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య వడ్డేపల్లి శ్రీనివాస్ కుమారం శ్రీనివాస్ కోటగిరి వెంకటస్వామి సోమ భూమేశ్వర్ ఓజ్జల శ్రీనివాస్ జిల్లా వెంకటేశ్వర్లు కొండ ప్రవీణ్ రాంభూపాల్ లక్ష్మారెడ్డి శంకర్ రెడ్డి స్రవంతి మన్నె గంగాధర్ హరి భూషణ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డు రేణిగుంట లో పలు అభివృద్ధి పనులకై

# జువ్వాడి నర్సింగ్ రావు కు వినతి పత్రం అందజేత

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి అక్టోబరు 24:** మెట్ పల్లి పట్టణంలోని 13వ వార్డు రేణిగుంట లో పలు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు 13వ వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ రేగుంటకు సబ్ స్టేషన్ మంజూరు చేయాలని సర్వే నెంబర్ 7 సర్వేనెంబర్ 25 లో గల భూమిని సర్వే చేయించి సబ్ స్టేషన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని గత సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించినట్లు వారు తెలిపారు మెట్ పల్లి నుండి రేగుంట మీదుగా గతంలో ఇబ్రహీంపట్నం బస్సులు నడిచేవని రోడ్డు సరిగా లేకపోవడం తో నడనడం లేదని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించినట్లు దాంతో కమిషనర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ కు లేఖ పంపినట్లు వారు తెలిపారు ఇంజనీర్ ను కలిసి రోడ్డు విషయం మాట్లాడితే ఇంజనీర్ రోడ్ విషయం నిర్లక్ష్యంగా మాట్లాడి మాట దాటవేస్తూ గత 60 సంవత్సరాల క్రితం ఫైలు ఇప్పుడు దొరకదు అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడన్నారు ముఖ్యంగా రోడ్డు



కొరకు రేగుంట నుండి కెనాల్ మీదుగా మెట్ పల్లి హైవే రోడ్డు వరకు సీసీ రోడ్డు గానీ తారు రోడ్డు గాని వేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నర్సింగ్ రావు కు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో బాల్క శంకర్ రావు ఆముద భూమయ్య బి సతీష్ బి రాజం ఏ గంగారం శేఖర్ మల్లేశం గంగ నరసయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి





- సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబరు 24:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పర్మనెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు.అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనాలు గ్రామపంచాయతీ కార్మికులు నోచుకోవడం లేదని నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. నవంబర్ నెల 5,6 తేదీలలో జరిగే 48 గంటల రిలే దీక్షలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపి ఎస్ జిల్లా నాయకులు వెంకట రాములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు వై.అంజి గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు మధు కార్యదర్శి జాంగిర్ రాములు వి.రవి నాగన్న ఖాదర్ ఎం.భాస్కర్ గాలెన్న మొగులమ్మ లక్ష్మమ్మ సైద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బేకరి టిఫిన్ బిర్యానీ సెంటర్ లలో

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది

**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లు బిర్యానీ సెంటర్లు స్వీట్ హౌస్ బెకరీ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు టిఫిన్ సెంటర్లు బిర్యానీ సెంటర్ లలో వంటశాలల పరిసరాల పరిస్థితిని వంట పాత్రలను గమనించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని వినియోగిస్తున్న నూనె పాత్రలు శుభ్రంగా ఉంచనందుకు వాటిని పరిశీలించి సుమారుగా 12500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచుల వాడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ బాలే అశోక్ జగదీశ్వర్ జవాన్లు చిట్యాల రమేష్ చిట్యాల రాజ్ కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి గారు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేధించాలని మరియు టిఫిన్ సెంటర్ బిర్యాని సెంటర్ స్వీట్ హౌస్ మరియు బేకరీ లవారు



ఉపయోగించే పాత్రలు మరియు వంటశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు దుకాణ దారులందరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటిని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు

## ఎంబీబీఎస్ విద్యార్థులకు

# బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







- మల్లాపూర్ డివిజన్ కు చెందిన ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ
- స్వయంగా ఎంబీబీఎస్ విద్యార్థి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే

**షణ్ముఖ వెలుగు ఉప్పల్ ప్రతినిధి అక్టోబరు 24** ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్ కి చెందిన కావ్య పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ లో ఎంబీబీఎస్ చదువుతుంది.అలాగే భవాని నగర్ కి చెందిన అఖిల, ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదాద్రి భువనగిరి, వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు ఇద్దరికీ 60 వేల చెక్కులను అలాగే ఒక్కరికి 29 వేల చెక్కును ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ బొదాసు నరేష్,లక్ష్మి నారాయణ శ్రీశైలం యాదవ్, దయాకర్ రెడ్డి వాసు ధర్మారెడ్డి ఉస్మాన్ కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలకు సేవ చేయటం అభినందనీయం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి అక్టోబరు 24:** ఇలాంటి మంచి కార్యక్రమాలు జన వికాస వారు చేయటం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక జన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో అనాధలకు వృద్ధులకు దివ్యాంగులకు బట్టలు నిత్యావసరాల సరుకులు బియ్యం 30 మందికి పంపిణీ చేశారు ఈ పంపిణీ కార్యక్రమం దంతాలపల్లి జన వికాస స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ కందునూరి సుకన్య ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కన్న తల్లిదండ్రులను పిల్లలను వదిలేస్తున్న నేటి రోజుల్లో కొడుకులు బిడ్డలు లేని అనాధలందరిని అక్కున చేర్చుకొని వారిని కంటికి రెప్పలా కాపాడుతూ సేవ చేస్తున్న బాల వికాస వారికి వారంతా రుణపడి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ సుకన్య మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి వారందరిని ఒక చోటకు చేర్చి వారి సాధక బాధలను అర్థం చేసుకొని వారికి కావలసిన వస్తువులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిత్యావసర సరుకులు బట్టలు దుప్పట్లు 25 కేజీల బియ్యం పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, లంచ్ బాక్స్ లు పంపిణీ చేసినట్లు ఆమె వివరించారు. దీనికి దాతల సహకారంతో స్వచ్ఛందంగా మా వాలంటీర్స్ సేవ చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ఏజెన్సీ ప్రొప్రైటర్ ఉప్పల కృష్ణమూర్తి సీత మహాలక్ష్మి, ఉప్పల సత్యం కృష్ణవేణి మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులు ఉప్పల నాగేశ్వరరావు మాధవి లత వంగవీటి భద్రయ్య సుభద్ర శ్రీదేవి సంస్థ మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర రాయల రవి గుగులోతు నీలా బాల వికాస స్వచ్ఛంద సంస్థ కో- కో ఆర్డినేటర్లు, జుజ్జూరి ఉపేంద్ర దోనికెన ఉపేంద్ర, వరలక్ష్మి, ఆర్ ఉష, కే సమ్మక్క, ఏ ప్రమీల, ఏ విజయ, వై రాజేశ్వరి వై స్వాతి, యు. భారతమ్మ, టీ లలిత, కే పుష్ప ఎం వినోద ఏ ఉష టి కళమ్మ జై కేదార తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యవర్గంలో కోరుట్ల వాసి వాసం భూమనందం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 24:** తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు విర మోహన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం లోకి కోరుట్ల పట్టణ పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు పద్మశాలి సమాజానికి మార్గ దర్శకులు వాసం భూమా నందం ను తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు గా నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి గా అదనపు భాధ్యతలు ఇస్తు నియమించారు ఈ నియామకం తక్షణమే అమలు లోకి వస్తుందని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అన్నారు వాసం భూమానందం పై ఉన్న అపార నమ్మకం గౌరవం వయసులో తనకన్నా చాలా చిన్న వాడిని అయినా వారిని ఈ భాధ్యతలకు ఎంపిక చేసే అదృష్టం తనకు కలగడం సంతోషంగా ఉందని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తెలంగాణ చేనేత ఐక్య వేదిక బలోపేతం కావాలని అది మీరు చేయగలరని పూర్తి నమ్మకం విశ్వాసం ఉన్నాయని ఈ బాధ్యతలు స్వీకరించి తదనుగుణంగా కార్యాచరణ చేయాలని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు మానసిక ఒత్తిడి పై అవగాహన




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి అక్టోబరు 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు మానసిక ఒత్తిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండి విద్యను అభ్యసించాలని అవసరానికి మించి చరవాణిని ఉపయోగించ రాదని ప్రశాంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం చేసి పట్టుదలతో ముందుకెళ్లాలని పోటీ పరీక్షలలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ మ్యాకల గంగా ప్రసాద్ మరియు ఉపాధ్యాయ బృందం నటరాజన్ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం ప్రణీత్ సాయి కృష్ణ, స్వరూప సంధ్య విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమరావతికి రైల్వే లైన్



**న్యూఢిల్లీ :** అమరావతి రైల్వే కనెక్టివిటీ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. ఏపీ రాజధాని అమరావతి నగరాన్ని హైదరాబాద్, కోల్ కతా, చెన్నై నగరాలకు అనుసంధానం చేసేలా రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. రూ.2,245 కోట్ల వ్యయంతో 57 కిలోమీటర్ల మేర నూతన రైల్వే లైన్ నిర్మించనున్నారు. ఈ క్రమంలో కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల మేర భారీ వంతెనను కూడా నిర్మించనున్నారు. ఈ రైల్వే లైన్ తో అమరావతికి దక్షిణ, మధ్య, ఉత్తర భారతదేశంతో అనుసంధానం ఏర్పడుతుంది. ఈ రైల్వే ప్రాజెక్టుకు మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను కూడా అనుసంధానించనున్నారు.

అమరావతి 2.0 వర్షన్ నడుస్తోందిప్పుడు. రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. తుళ్లూరు మండలం లింగాయపాలెం-ఉద్దండరాయినిపాలెం వద్ద 160 కోట్ల రూపాయలతో సీఆర్డీఏ కోసం జీ+7 బిల్డింగ్ పనులను 2017లో ప్రారంభించారు. దాదాపు ఏడేళ్ల గ్యాప్ తరువాత ఆ ప్రాజెక్ట్ పనులను మళ్లీ ప్రారంభించారు. ఈసారి పనులు ఆగడం కాదు.. టార్గెట్ లోపు పూర్తిచేయాలనే టార్గెట్ కూడా పెట్టారు. ఈ క్రమంలోనే అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య 57 కిలోమిటర్ల పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాదాపు రూ. 2,245 కోట్లతో రైల్వే లైన్ నిర్మాణానికి నిధులు కేటాయిస్తూ మోదీ సర్కార్ నిర్ణయం తీసుకుంది. అమరావతి ప్రగతికి రైల్వే ద్వారా పనుల వేగాన్ని పెంచింది. ప్రస్తుతం అమరావతికి వెళ్లే రైలు మార్గాన్ని రూపొందించేందుకు భారతీయ రైల్వే సంస్థ వేగంగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఎర్రుపాలెం, అమరావతి, నంబూరు మధ్య ప్రాంతాలలో రైలు మార్గానికి అవసరమైన భూమిని సేకరించాలని ఇప్పటికే రైల్వే శాఖ కార్యాచరణ మొదలు పెట్టింది. ఇప్పటికే గుంటూరు జిల్లాలోని 97 గ్రామాలలో భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వటంతో భూసేకరణలో వేగం పుంజుకోనుంది. కొత్త రైల్వే లైన్ ద్వారా ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోని రాజధాని నగరం అమరావతికి సులభంగా ప్రయాణించేందుకు వీలవుతుంది. కొత్త రైల్వే లైన్లో భాగంగా కృష్ణా నదిపై కృష్ణా నదిపై 3.233 కి.మీ పొడవైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రైల్వే లైన్ కారణంగా అమరావతికి చెన్నై, కొలకత్తా, హైదరాబాద్, ఢిల్లీ నగరాలతో అనుసంధానం చేయనున్నారు. గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఖమ్మం జిల్లాల మీదుగా కొత్త రైలు మార్గాన్ని నిర్మించేందుకు దాదాపు 450 హెక్టార్ల భూమిని వినియోగించుకోనున్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని సేకరించటం కోసం దాదాపు 2000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని రైల్వే శాఖ ఇది వరకే అంచనా వేసింది. ఈ కొత్త రైల్వే లైన్ లో మొత్తం తొమ్మిది స్టేషన్లు ఉండనున్నాయి. పెద్దాపురం, చిన్నరావులపాలెం, గొట్టిముక్కల, పరిటాల, కొత్తపేట, వడ్డమాను, అమరావతి, తాడికొండ, కొప్పురావురు స్టేషన్లు ఈ రైల్వే లైన్ లో ఉంటాయి. వీటిలో అమరావతిని ప్రధాన స్టేషన్‌గా అభివృద్ధి చేయటానికి రైల్వే నిర్ణయం తీసుకుంది. 2029 నాటికి అమరావతి నగరాన్ని ౦ఎ నగరంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారు. వచ్చే మూడేళ్లలో అమరావతికి రైల్వే ట్రాక్ పూర్తి చేసేందుకు రైలు శాఖ కసరత్తు చేస్తోంది.

## చెంగిచెర్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవనం ప్రారంభం

**ముఖ్య అతిథి లుగా ఈటెల రాజేందర్ చామకూర మల్లారెడ్డి**






**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి అక్టోబరు 24:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్లలో టెక్నిప్ ఎఫ్ఎంసి సంస్థ సహకారంతో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన సముదాయ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి బింగి జంగయ్య యాదవ్ కొత్త లక్ష్మీ రవి గౌడ్ కొత్త చందర్ గౌడ్ సీసా వెంకటేష్ గౌడ్ సామల పవన్ రెడ్డి కుంభం కిరణ్ కుమార్ రెడ్డి భూక్యా సుమన్ టెక్నిప్ ఎఫ్ఎంసీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పేద విద్యా వికాసం కోసం టెక్నిప్ సంస్థ అత్యాధునిక సౌకర్యాలతో తరగతి గదులు నిర్మించి ఎనలేని కృషి చేస్తుందని, అభినందిస్తూ దిన దిన అభివృద్ధి చెందుతున్న చెంగిచెర్ల పరిసర ప్రాంత విద్యార్థులకు పాఠశాల ఎంతో ఉపయోగపడుతుందని పలువురు ముఖ్య అతిథులు అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5.63 కోట్ల సిమ్లా హౌస్.. 4 కేజీల బంగారం



కేరళలోని వయనాడ్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రియాంక గాంధీ తన ఆస్తులను రూ.12 కోట్లుగా ప్రకటించారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి వచ్చిన ప్రియాంక నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్లో ఆస్తుల వివరాలను వెల్లడించారు. నిన్న మొన్నటి వరకూ పార్టీ ప్రచారానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తొలిసారిగా క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల బరిలోకి దిగబోతున్నారు. ఈ మేరకు నామినేషన్ కూడా దాఖలు చేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేతో కలిసి బుధవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆస్తుల వివరాలను ప్రకటించారు. తనకు 12 కోట్ల రూపాయల విలువైన ఆస్తులు ఉన్నట్టు ఎన్నికల అఫిడవిట్‌లో ప్రియాంక వెల్లడించారు. అందులో రూ.4.24 కోట్ల విలువైన చరాస్తులు కాగా, స్థిరాస్తులు రూ.7.74 కోట్లుగా ప్రకటించారు. మూడు బ్యాంకు ఖాతాల్లో వివిధ మొత్తాల్లో డిపాజిట్లు, మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు ఉన్నాయన్నారు. తన భర్త వాద్రా బహుమతిగా ఇచ్చిన హోండా సీఆర్‌వీ కారుతో పాటు రూ.1.15 కోట్ల విలువైన 4,400 గ్రాముల బంగారు నగలు ఉన్నాయని తెలిపారు.

న్యూ ఢిల్లీలోని మెహ్రౌలీ ప్రాంతంలో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమి, ఫామ్‌హౌస్ భవనంలో సగం వాటా ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో తన పేరిట ఓ నివాస భవనం (%హాష్ట్రఅఎశ్రీఖ ఫ్రశీబంవ%) ఉందని.. ప్రస్తుతం దాని విలువ రూ.5.63 కోట్లు అని తెలిపారు. ఇక 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన మొత్తం ఆదాయం రూ.46.39 లక్షలు తెలిపారు. అద్దెలతో పాటు బ్యాంకులు, ఇతర పెట్టుబడులపై వడ్డీ రూపంలో ఈ ఆదాయాన్ని పొందానని ఆమె వివరించారు. తనపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్లు ప్రియాంక తెలిపారు. ఇక తన భర్త రాబర్ట్ వాద్రా ఆస్తుల నికర విలువ సుమారుగా రూ.65.54 కోట్లు అని ప్రియాంక గాంధీ వెల్లడించారు. అందులో రూ.37.9 కోట్లకు పైగా చరాస్తులు కాగా, రూ. 27.64 కోట్లకు పైగా స్థిరాస్తులు అని పేర్కొన్నారు.

ఇటీవలే జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ సోదరుడైన రాహుల్ గాంధీ రెండు స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. రాయ్‌బరేలీ, వయనాడ్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత రాయ్‌బరేలీని అట్టే పెట్టుకుని వయనాడ్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో సోదరుడి రాజీనామాతో ఖాళీ అయిన వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి హస్తం పార్టీ ప్రియాంక గాంధీని బరిలోకి దింపింది. ఇక ఈ స్థానానికి ఉప ఎన్నికను (%ఎఎ-వశ్రీవష్ఱశీఅ%) కేంద్ర ఎన్నికల సంఘం నవంబర్ 13న నిర్వహించనుంది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com